# "అధికారము కలవానివలె"

## చదువుటకు నియమించినవి #6

IV. యేసు పరిచర్యలో మొదటి పస్కా నుండి రెండవ దానికి (కొనసాగింది).
- H. కపెర్నహూములో: సమాజమందిరములో దయ్యముపట్టిన వానిని బాగుచేయడం (మార్కు 1:21–28; లూకా 4:31–37).
- I. కపెర్నహూములో: పేతురు అత్తను, యితరులను స్వస్థపరచుట (మత్తయి 8:14–17; మార్కు 1:29–34; లూకా 4:38–41).
- J. గలిలయలో: క్రీస్తు తొలి ప్రయాణం ఉపదేశం, స్వస్థపరచడం (మత్తయి 4:23–25; మార్కు 1:35–39; లూకా 4:42–44).
- K. గలిలయలో: కుష్ఠరోగిని నయం చేయడం–ఫలితముగా కలిగిన ఉల్లాసం (మత్తయి 8:2–4; మార్కు 1:40–45; లూకా 5:12–16).
- L. తిరిగి కపెర్నహూములో: పక్షవాయువుగలవానిని బాగు చేయడం (మత్తయి 9:2–8; మార్కు 2:1–12; లూకా 5:17–26).
- M. కపెర్నహూములో: మత్తయిని పిలుచుట (మత్తయి 9:9; మార్కు 2:13, 14; లూకా 5:27, 28).

## పరిచయము

గలిలయలో యేసు తొలి ప్రయాణము, ఈ ప్రయాణానంతరం కపెర్నహూములో జరిగిన కొన్ని సంఘటనలు ఈ పాఠంలో చర్చించబడ్డాయి. "గలిలయ పరిచర్య" అనే దానికి ముందు "గొప్ప" అనే పదం తగిలించేలా యిందులో చూపిన సంఘటనలు సూచిస్తాయి.

మన లేఖన భాగంలోని కీలకపదం "అధికారము." కపెర్నహూము సమాజమందిర ములో యేసు మాట్లాడినప్పుడు, "ఆయన శాస్త్రులవలె గాక అధికారముగల వానివలె వారికి బోధించెను గనుక వారు ఆయన బోధకు ఆశ్చర్యపడిరి" (మార్కు 1:22). అక్కడ ఉన్నవారిని తన బోధతో ఆశ్చర్యపరచడం మాత్రమేగాక, ఆయన కార్యాలు సహితం వారిని ఆశ్చర్యపరిచాయి. అపవిత్రాత్మను ఆయన వెళ్లగొట్టినప్పుడు, అందరు – "విస్మయమొంది – ఇది ఎట్టి మాట? ఈయన అధికారముతోను బలముతోను అపవిత్రాత్మలకు ఆజ్ఞాపింపగానే అవి వదలిపోవుచున్నవని యొకనితో నొకడు చెప్పు కొనిరి" (లూకా 4:36).

ఇటువంటి ఘనమైన అధికార ప్రదర్శనలు యూదా మతనాయకులతో ప్రభువుకు తంటా తెచ్చిపెట్టాయి. తన విమర్శకులతో ప్రభువు నేరుగా లేక ముఖాముఖిగా

ఎదుర్కొవలసివచ్చిన సంగతిని ఈ పాఠంలో మనం చూస్తాం. పక్షవాయువుగల వానిని ఆయన స్వస్థపరచి నప్పుడు "పాపములు క్షమించుటకు భూమిమీద మనుష్యకుమారునికి అధికారము కలదని"[1] తనను గూర్చి ప్రభువు మాట్లాడాడు (మత్తయి 9:6). పక్షవాయువుగలవాడు లేచి తన యింటికివెళ్లుటను జనులు చూచి "భయపడి, మనుష్యులకిట్టి అధికారమిచ్చిన దేవుని మహిమపరచిరి" (మత్తయి 9:8).

## కపెర్నహూములో "అధికారము గలవానివలె"

## (మత్తయి 8:14-17; మార్కు 1:21-34; లూకా 4:31-41)

### అధికారముతో బోధించుట (మార్కు 1:21, 22; లూక 4:31, 32)

యేసు తన పరిచర్యను గలిలయలో ఆరంభించినప్పుడు, దాదాపు ప్రతి పట్టణంలో[2] గల సమాజమందిరాలలో సిద్ధంగా ఉన్న శ్రోతలను ఆయన కనుగొన్నాడు (లూకా 4:15 చూడు). సమాజమందిరాల్లో, లేఖన భాగాలు చదివిన తరువాత, ఆ కార్యా నిర్వాహకుడు[3] చేరివచ్చినవారిలో ఎవరినైనా పిలిచి, చదివిన లేఖన భాగాన్ని వివరించుమని పిలుస్తాడు.

చేపలుపట్టుకునే నలుగురిని ప్రభువు పిలిచిన తరువాత వచ్చిన సబ్బాతు దినాన, కపెర్నహూములోనున్న సమాజమందిర కూడికకు, ఆయన, ఆయన శిష్యులును వెళ్లారు.[4] తగిన సమయంలో, మాటలాడడానికి క్రీస్తుకు అవకాశం యిచ్చారు. "ఆయన శాస్త్రులవలెగాక అధికారము గలవానివలె వారికి బోధించెను గనుక వారు ఆయన బోధకు ఆశ్చర్యపడిరి" (మార్కు 1:22; లూకా 4:32 కూడా చూడు). శాస్త్రులు[5] తమ సొంత అధికారంవలన బోధించలేదు. ఆ అంశం మీద మాట్లాడిన వారు అంతంలేని అధికారాలను కోట్ చేసారు. "కూడివచ్చినవారు ఆశ్చర్యపడిరి... ఏలయనగా, ఆయన అధికారియై యున్నట్టు బోధించెను, మరియు యితరులను కోట్ చేస్తూ తన పాయింటును రుజువు చేసికొనడానికి ప్రయత్నించలేదు వారు వినడానికి ఏలా అలవాటు పడ్డారో – అందుకు యిది భిన్నమైనదని చెప్పబడింది."[6]

### అధికారముతో దయ్యములను వెళ్లగొట్టుట (మత్తయి 1:23-28; లూకా 4:33-37)

సమాజ మందిర సేవలు సాధారణంగా ప్రాథమిక మర్యాదతో జరుగుతూ ఉంటాయి. అయితే యేసు మాట్లాడుతున్నప్పుడు, ఒక పెద్దకేకతో నిశ్శబ్దం పాడయింది:

> ఆ సమయమున వారి సమాజమందిరములో అపవిత్రాత్మ పట్టిన మనుష్యుడొక డుండెను. వాడు – నజరేయుడవగు యేసూ,[7] మాతో నీకేమి, మమ్ము నశింపజేయుటకు వచ్చితివా?[8] నీవెవడవో నాకు తెలియును, నీవు దేవుని పరిశుద్ధుడవు[9] అని కేకలు వేసెను (మార్కు 1:23, 24).

"ఆ అపవిత్రాత్మ" దయ్యమని లూకా అంటాడు (4:33, 35). "దయ్యము" అనే పదం Daimonion అనే గ్రీకు పదం నుండి వచ్చింది.[10] దయ్యములు ఆత్మసంబంధమైన

దుష్టజీవులు – సాతాను కింద పనివారు,[11] వాని చిత్తాన్ని జరిగించడానికి సమర్పించుకున్న వారు.[12] క్రొత్త నిబంధన కాలంలో, దయ్యాలు మనుష్యుల అభీష్టానికి విరుద్ధంగా వారిని పట్టాయి.[13] క్రీస్తు ఉన్న దినాలలో దయ్యాలు పట్టాయనడానికి లిబరల్ పండితులు ఒప్పుకోరు. భౌతికమైన రోగాన్ని దయ్యాలు పట్టడమని మూఢనమ్మకస్థులు అంటారని వారి వాదన. అయితే, భౌతిక అనారోగ్యానికిని దయ్యాలు పట్టడానికిని మధ్య వ్యత్యాసమున్నట్టు వైద్యుడైన లూకా తెలియజేస్తున్నాడు.[14] దయ్యాలు పట్టడం అనేది తన శక్తిని ప్రదర్శించడానికిని నరులపై తన దయను చూపడానికిని ప్రభువునకు అవకాశం కలిగించింది. యేసు దయ్యములను వెళ్లగొట్టే తొలి సంఘటనలు మార్కు 1, లూకా 4లో దాఖలు చేయబడ్డాయి.

దయ్యము క్రీస్తుకు అంతరాయం కలిగించినప్పుడు, ఆయన దానిని గద్దించాడు. తనకు ఆశ్రయమిచ్చిన వానిని అపవిత్రాత్మ క్రిందికి పడద్రోసి, అతని విలవిలలాడించి, తన కోపాన్ని ప్రదర్శించింది. అయినను "వానికి ఏ హానియు చేయక వదలిపోయెను" (లూకా 4:35). "ఆ మీదట అతనికి హాని కలిగించక" అని The Living Bible అంటుంది.

అక్కడ ఉన్నవారు ఆశ్చర్యపడ్డారు. "వెంటనే ఆయనను గూర్చిన సమాచారము త్వరలో గలిలయ ప్రాంతములందంతట వ్యాపించెను" (మార్కు 1:28).[15]

## అధికారముతో స్వస్థపరచుట (మత్తయి 8:14-17; మార్కు 1:29-34; లూకా 4:38-41)

సమాజమందిరపు కార్యక్రమము ముగిసిన తరువాత, ప్రభువును ఆయన నలుగురు శిష్యులును పేతురు అంద్రెయల యింటికి వెళ్లారు (మార్కు 1:29).[16] అక్కడ పేతురు అత్త జ్వరముతో పడియుండుట వారు కనుగొన్నారు.[17] యేసు ఆమెను చెయ్యిపట్టి లేవనెత్తాడు. అంతట జ్వరము ఆమెను వదలెను. "వెంటనే ఆమె లేచి వారికి ఉపచారము చేయసాగెను" (లూకా 4:39). "ఆమె లేచి వారికొరకు భోజనము సిద్ధముచేసేను" అని The Living Bible అంటుంది.

అంతలో సమాజమందిరంలో ఏమి జరిగిందో – ఆ సమాచారం విస్తరించింది. అందువలన, సూర్యుడస్తమించుచుండగా,[18] "నానావిధ రోగములచేత పీడింపబడుచున్న వారు ఎవరెవరియొద్ద నుండిరో వారందరు ఆ రోగులను ఆయన యొద్దకు తీసికొనివచ్చిరి; అప్పుడాయన వారిలో ప్రతివాని మీద చేతులుంచి, వారిని స్వస్థపరచెను" (లూకా 4:40). యేసు అపవిత్రాత్మలను కూడా వెళ్లగొట్టెను. "ఇంతే కాక దయ్యములు – నీవు దేవుని కుమారుడవని కేకలువేసి అనేకులను వదలిపోయెను; ఆయన క్రీస్తు అని వాటికి తెలిసియుండెను గనుక ఆయన వాటిని గద్దించి వాటిని మాటలాడనీయలేదు" (లూకా 4:41; 4:34; మార్కు 1:24లను కూడా చూడు).

క్రీస్తు ఎవరో దయ్యాలకు తెలుసు (యాకోబు 2:19 చూడు). సమాజమందిరములోని అపవిత్రాత్మ – "నీవు దేవుని పరిశుద్ధుడవు" అని ప్రభువును సూచించింది. దయ్యాలు

ఆయనను "దేవుని కుమారుడు" అని పిలిచాయి. "యేసు దేవుని కుమారుడని అయిదింటికి అయిదు దయ్యాలు అంగీకరిస్తాయి" (లేక ఏకీభవిస్తాయి) అని యిటీవల ఒక షర్ట్‌మీద నేను చూచాను. యేసు దైవత్వాన్ని దయ్యాలు అంగీకరిస్తుండగా, నరులలో అనేకులు అంగీకరింపక పోవడం విచారకరంగా ఉంది.

తానెవరో చెప్పడానికి యేసు అపవిత్రాత్మలను ఎందుకు అనుమతించలేదు? దానికి అనేక కారణాలుండవచ్చు.[19] ఏవిధంగానైనా ఆయన అపవిత్రాత్మలతో లాలూచీయైనట్టు కన్పించడం ఆయనకు యిష్టములేనట్టుంది. చివరికి, దయ్యముల అధిపతియైన బెయెల్జెబూలు వలన ఆయన దయ్యాలను వెళ్లగొట్టుతున్నట్టు ఆయనపై నేరం మోపబడింది[20] (మత్తయి 12:24). ఈలాటి పరిస్థితికి హేతువు కాకుండేలా ఆయన యిలా చేసినట్టున్నాడు.

## గలిలయలో "అధికారముగలవానివలె"

## (మత్తయి 4:23-25; 8:2-4; మార్కు 1:35-45; లూకా 4:42-44; 5:12-16)

**అధికారము, దృష్టి**

మరుసటి ఉదయాన, కపెర్నహూమునకు వెలుపల ఏర్పరచుకున్న స్థలములో యేసు ప్రార్థించ వెళ్లాడు (మార్కు 1:35). ఆయన దైవమైయుండియు, తన తండ్రితో ఏకాంతంగా ఉండగోరాడు నీకు నాకు కూడా ఆలాటి అవసరముంది.

ఆయన శిష్యులు ఆయనను వెదకి కనుగొని, "– అందురు నిన్ను వెదకు తున్నారని" ఆయనతో చెప్పారు (మార్కు 1:37). ఆలాటి విజయం కపెర్నహూములో యేసు సంపాదించినందుకు వారు ముగ్ధులయ్యారు. అయితే ఆయన దృష్టి ఒక పట్టణాన్ని మించినదైయుంది. గలిలయలోని ప్రతి పట్టణములో ప్రకటించవలసియున్నట్టు ఆయన వారికి సూచించాడు (మార్కు 1:38). ఈ సమయానికి, కపెర్నహూములోని ఒక సమూహము ఆయనను చూచింది కాని, ఆ సమూహం తమతో ఉండమని ఆయనను అడిగింది. ఆయన తన నిర్ణయాన్ని తీసికొన్నాడు (లూకా 4:42, 43). యేసు ఆయన శిష్యులును తమ తొలి గలిలయ ప్రయాణానికి సాగిపోయారు.

గలిలయ వైశాల్యం, 60 మరియు 30 మైళ్లు ఉంటుంది. అందులో కొన్ని వందల పట్టణాల ప్రజలుంటారు. ఆ ప్రయాణం కొన్ని నెలలు పట్టియుండవచ్చు. ఈ ప్రయాణ విజయాన్ని గూర్చి మత్తయి సంక్షిప్తంగా యిలా వర్ణించాడు:

> యేసు వారి సమాజమందిరములో బోధించుచు, (దేవుని) రాజ్యమును గూర్చిన సువార్తను ప్రకటించుచు, ప్రజలలోని ప్రతి వ్యాధిని, రోగమును స్వస్థపరచుచు గలిలయయందంతట[21] సంచరించెను. ఆయన కీర్తి సిరియ[22] దేశమంతట వ్యాపించెను. నానా విధమైన రోగములచేతను వేదనలచేతను పీడింపబడిన వ్యాధిగ్రస్తులనందరిని, దయ్యముపట్టినవారిని,[23] చాంద్రరోగులను, పక్షవాయువు గలవారిని వారు ఆయన యొద్దకు

తీసికొనిరాగా ఆయన వారిని స్వస్థపరచెను. గలిలయ, దెకపోలి, యెరూషలేము, యూదయయను ప్రదేశములనుండియు యొర్దానునకు అవతలనుండియు బహు జనసమూహములు ఆయనను వెంబడించెను (మత్తయి 4:23-25).

### అధికారము, జాలి

ఆ సువార్త ప్రయాణంలోని ఒక అద్భుతం వివరముగా దాఖలు చేయబడింది: అది కుష్టరోగిని శుద్ధునిగా చేయడం. పూర్వం కుష్టురోగమంటే ఒక భయంకరమైన వ్యాధి. అది చర్మానికి నరాలకు అనేక విధాలైన పీడలను కలిగిస్తుంది. శరీరాన్ని వికారంగా చేస్తుంది.[24] అది అంటువ్యాధి, దానిని బాగు పరచడం శక్యం కాదు.[25] కుష్ఠరోగులను సమాజానికి దూరంగా ఉంచేవారు, వారికి జనులతో సంబంధం లేకుండా ఉండాలని అనుకునే వారు (లేవీ. 13:45, 46).

ప్రభువు ప్రయాణం చేస్తున్నాడు, కుష్ఠరోగి ఎదురుగా వచ్చాడు. "కుష్ఠరోగముతో నిండిన యొక మనుష్యుడుండెను" అని లూకా గుర్తించాడు[26] (లూకా 5:12). ఆ వ్యాధి బాగా ముదిరిపోయిన స్థితిలో అతడున్నాడు: అతని చర్మం రాలిపోయి ఉండవచ్చు. అతని చేతుల, కాళ్లవేళ్లు పోయి ఉండవచ్చు. ముక్కు కూడా చట్టిపడిపోయి ఉండవచ్చు. చెవ్వుల కొనలు తిని వేయబడియుండవచ్చు. ఆ కుష్ఠరోగి ఆయనకు సాగిలపడి – "నీ కిష్టమైతే నన్ను శుద్ధునిగా చేయగలవని ఆయనతో చెప్పి, ఆయనను వేడుకొనెను" (మార్కు 1:40). "ఆయన కనికరపడి, చెయ్యిచాపి, వానిని ముట్టి – నా కిష్టమే; నీవు శుద్ధుడవు కమ్మని వానితో చెప్పెను. వెంటనే కుష్ఠరోగము వానిని విడిచెను గనుక వాడు శుద్ధుడాయెను" (మార్కు 1:41, 42).

ప్రభువైన యేసు "ధర్మశాస్త్రం క్రింద జన్మించిన" విషయాన్ని ముందుగానే చూచాం (గలతీ. 4:4).[27] ఆయన మోషే ధర్మశాస్త్రాన్ని ఆచరించి, యితరులు దాన్ని ఆచరించునట్టు యూదులను ఆయన ప్రోత్సహించాడు. నయమైన కుష్టురోగులు యాజకుల పర్యవేక్షణకు, ఆచార బద్ధమైన శుద్ధతకు యెరూషలేములో ఉన్న ఆలయాన్ని సందర్శించాలి (లేవీ. 14:2-32). "... నీవు వెళ్లి వారికి సాక్ష్యార్థమై నీ దేహమును యాజకునికి కనబరచుకొని, నీవు శుద్ధుడవైనందుకు మోషే నియమించిన కానుకలను సమర్పించుమని వానికి ఖండితముగా ఆజ్ఞాపించి" ప్రభువు పంపాడు (మార్కు 1:44బి).

"ఎవనితోను ఏమియు చెప్పకు సుమీ" అంటూ వానికి ఆయన ఖండితంగా ఆజ్ఞాపించెను (43, 44 వచనాలు చూడు). అయినను, మితిమీరిన ఉత్సాహంతో అతడు "వెళ్లి దానిని గూర్చి విస్తారముగా ప్రకటించుటకును, ఆ సంగతి ప్రచురము చేయుటకును ఆరంభించెను" (45ఎ వ.).

ప్రభువైన యేసు వ్యతిరేక మనో విశ్లేషణను ఇక్కడ ప్రయోగించాడేమోనని నా చిన్నతనంలో నేను తలంచే వాడిని. ఎవనికిని ఏమియు చెప్పకు సుమీ అని ఆయన అంటే, ఎక్కువగా చెప్పాలని అతనికి అనిపించియుంటుంది! అయితే అట్టిది క్రీస్తు స్వభావానికి బొత్తిగా విరుద్ధమైనది. ఆయన ప్రజలను అలా మభ్యపెట్టే హీనతకు దిగజారడు. అంతేకాకుండ, అతడు యిచ్చే ఆదేశం తీవ్రమైనదని నేను గ్రహిస్తున్నాను.

గలిలయలోని యితర పల్లెలకును పట్టణాలకును వెళ్లి సువార్త ప్రకటించడం అవసరమని ఆయన తన శిష్యులకు అంతకు ముందుగానే చెప్పియున్నాడు (మార్కు 1:38; లూకా 4:43) – కాని బాగుపడిన కుష్ఠరోగి ఆయనను గురించి ప్రచారం చేసినందుకు ఫలితంగా, “ఆయన ఇక పట్టణములో బహిరంగముగా ప్రవేశింపలేక, వెలుపల అరణ్య ప్రదేశములలో నుండెను” (మార్కు 1:45ఎ).

ఆయన ఎక్కడికి వెళ్లినా, “ప్రజలు ఆయనను వెదకుతూ వస్తున్నారు” (45సి వ.). మొదటి సువార్త ప్రయాణం చెప్పనలవి కానంత విజయాన్ని సాధించింది.

## “తిరిగి కపెర్నహూములో అధికారముగలవానివలె”
## (మత్తయి 9: 2-9; మార్కు 2:1-14; లూకా 5:17-28)

**పాపమును క్షమించు అధికారము**

ఆ ప్రయాణము ముగించుకుని, యేసు కపెర్నహూమునకు తిరిగి – శ్రమ తీర్చుకొన డానికిగాను పేతురు యింటికి వచ్చి చేరుకున్నట్టున్నాడు. తిరిగి ఆయన పట్టణంలో ఉన్నాడన్న సమాచారం వ్యాపించింది గనుక ఆయనకు కావలసినంత విశ్రాంతి లేకపోయింది. ఆయన ఉన్న యిల్లు జనులతో క్రిక్కిరిసింది.

అలా కూడివచ్చిన వారిలో శాస్త్రులును పరిసయ్యులును కూడా ఉన్నారు (మత్తయి 9:3; మార్కు 2:6; లూకా 5:17, 21). వారు ధర్మశాస్త్రము యొక్క సంరక్షకులును, సంప్రదాయాలను కాపాడే వారుగా తమను తామే నియమించుకున్నవారు.[28]

వారిలో కొందరైతే యూదయ ప్రాంతంనుండియు యెరూషలేమునుండియు వచ్చిన వారైయున్నారు (లూకా 5:17). బాప్తిస్మమిచ్చు యోహాను కీర్తి విస్తరించినప్పుడు కూడా, అతనిని ప్రశ్నించడానికి యెరూషలేమునుండి శాస్త్రులును యాజకులును వచ్చి యున్నారు (యోహాను 1:19). ఇప్పుడు క్రీస్తును తనికీ చేయడానికి శాస్త్రులు, పరిసయ్యులును వచ్చియున్నారు.

యేసు బోధిస్తూ ఉండగా, ఇంటి పైకప్పును ఊడదీసి నలుగురు మనుష్యులు పక్షవాయువుతో పడియున్న తమ స్నేహితుని ఆయన ఎదుటికి తీసికొచ్చి దించారు.[29] అతని మీద ప్రభువు జాలిపడి, “కుమారుడా, నీ పాపములు క్షమింపబడియున్నవి” అని అన్నాడు (మార్కు 2:5).

క్రీస్తు విమర్శకులు కలతచెందారు. “వారు – ఇతడు ఇట్లెందుకు చెప్పుచున్నాడు? దేవదూషణ చేయుచున్నాడు గదా; దేవుడొక్కడే తప్ప పాపమును క్షమించగల వాడెవడని తమ హృదయములలో ఆలోచించుకొనిరి” (7 వ.). “దేవ దూషణ” అంటే, “విరోధముగా మాట్లాడుట” అని అర్థం. దూషణ చేయడానికి దీని తరచుగా వినియోగిస్తారు. (తీతు 3:2; 2 పేతురు 2:2లో అదే గ్రీకు పదం ఉపయోగింపబడింది). దేవుని స్వభావము, ఆయన శీలాన్ని సూచించే ఏ భాషకైనా యూదులు ఈ పదాన్ని ఉపయోగిస్తారు. శాస్త్రులు పరిసయ్యుల యొక్క రీజనింగ్ ఈ క్రింది విధంగా ఉంది:

1. దేవుడు మాత్రమే పాపములను క్షమింపగలడు.
2. ఈ మనుష్యుడు దేవుడు కాడు.
3. గనుక, ఇతడు దేవదూషణ చేస్తున్నాడు.

వారి లాజిక్‌లో సమస్య లేదు. ఇంతకు సమస్య ఏమంటే, వారి రెండవ ప్రతిపాదన సరియైనది కాదు.

> వారు తమలో తాము ఈలాగున ఆలోచించుకొనుట యేసు వెంటనే తన ఆత్మలో తెలిసికొని – మీరీలాటి సంగతులు మీ హృదయములలో ఎందుకు ఆలోచించుకొను చున్నారు? ఈ పక్షవాయువుగల వానితో – నీ పాపములు క్షమింపబడియున్నవని చెప్పుట సులభమా? నీవు లేచి నీ పరుపెత్తికొని నడువుమని చెప్పుట సులభమా? అయితే పాపములు క్షమించుటకు భూమి మీద మనుష్యకుమారునికి అధికారము కలదని మీరు తెలిసికొనవలెనని వారితో చెప్పి పక్షవాయువుగల వానిని చూచి – నీవు లేచి నీ పరుపెత్తికొని యింటికి పొమ్మని నీతో చెప్పుచున్నాననెను (8–11 వచనాలు).

సాధారణంగా చెప్పాలంటే, పాపముపై తనకు అధికారమున్నదని నిరూపించడానికి ఆ వ్యాధిపై తన అధికారాన్ని యేసు వినియోగించాడు.

లేచి పరుపెత్తికొని యింటికి పొమ్మని యేసు వానితో చెప్పిన “తక్షణమే వాడు లేచి, పరుపెత్తుకొని, వారందరి యెదుట నడచిపోయెను గనుక, వారందరు విభ్రాంతినొంది – మనమీలాటి కార్యములను ఎన్నడును చూడలేదని చెప్పుకొనుచు దేవుని మహిమ పరచిరి” (12 వ.).

యెరూషలేమునుండి వచ్చిన వారి రీజనింగ్ యిలా వెళ్లవలసియుంది:

1. దేవుడు మాత్రమే పాపమును క్షమించగలడు.
2. ఈ మనుష్యుడు పాపమును క్షమించగలడు.
3. గనుక, ఆయన దేవుడైయుండాలి.

అయితే విషాదకరంగా, వారు అసూయతోను, పక్షపాతంతోనూ కూడినవారై క్రీస్తు తన్నుగూర్చి ఏమని చెప్పుకొంటున్నాడో కూడా వారు ఆలోచించే స్థితిని దాటి పోయారు.

ఇది ఆరంభంగా క్రీస్తు సిలువ వేయబడేవరకూ ఈ వ్యతిరేకత కొనసాగింది. అక్కడ నుండి గూఢచారులను నియమించి, ఆయన ఎక్కడికి వెళ్ళితే వారు అక్కడికి వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఆయనను నాశనం చేయడానికి పూనుకున్నారు. ఆయన బాధ్యతారహితంగా ఏదైనా పనిని చేయాలని వేచియున్నారు.

**మనుష్యులకు తనలో లోపం కనిపెట్టుటకు పిలుపు**

తన విమర్శకులకు విచారం కలిగించే పలు కార్యాలను యేసు చేశాడు: ఆయన అపవిత్రుడైన ఒక కుష్ఠరోగిని ముట్టాడు. తాను పాపము క్షమించగలనని సూచించాడు.

మన పాఠంలోని మరో కార్యం వారికి కోపాన్ని రేపింది: సుంకరులలో ఒకనిని ఆయన శిష్యునిగా ఉండ పిలిచాడు.

కపెర్నహూములో క్రీస్తుకు ప్రియమైన స్థలం సముద్ర తీరం. ఆయన అక్కడికి వెళ్లినప్పుడు అనేకులు ఆయనను వెంబడించిరి, ఆయన వారికి బోధించెను (2:13).

దానికి సమీపంలో సుంకపు గుత్తదారుని కార్యాలయముంది.[30] అది రవాణాకును ప్రయాణికులకు సంబంధించిన పన్ను వసూలు చేసేదైయుండవచ్చు.[31] ఆ సుంకపు గుత్తదారుని పేరు మత్తయి (మత్తయి 9:9). అతడు అల్ఫయి కుమారుడు, లేవీ అని కూడా పిలువబడ్డాడు (మార్కు 2:14).

సుంకరులు సహజంగా యూదులచే ద్వేషింపబడుతూ ఉంటారు. రోమీయులతో సహకరించే యూదుని సాటి యూదులు దేశ ద్రోహిగా భావిస్తారు.[32] Robert L. Thomas యిలా వ్రాస్తున్నాడు:

> మత్తయి వంటి సుంకరులు, …రవాణాచేసే వర్తకపు సరకులకు అంచనాకట్టి, దానికి సంబంధించిన సుంకమును రోమా ప్రభుత్వం కొరకు వసూలు చేస్తూ ఉండేవారు, … అస్పష్టముకాని సుంకపు రేట్లనుబట్టి, తమ సొంత లాభాలను పెంచుకొనడానికిగాను సుంకరులు అధికంగా వసూలు చేస్తుండేవారు. మత్తయి ఈ కోవకు చెందినవాడో కాదో తెలియదు గాని, ఆ వృత్తిలో ఉండడమే వెలివేతకు గురిచేయబడినట్టుగా సాటి యూదులచే తృణీకరింపబడడానికి చాలినదైనట్టున్నూ ఉంటుంది.[33]

గలిలయ సముద్రానికి వస్తూ పోతూ మత్తయి తాత్కాలికపు స్థావరాన్ని ప్రభువు ఎన్నిసార్లు దాటియుంటాడో మనమెరుగం. క్రీస్తు ప్రసంగించుతూ ఉండగా, సుంకపు గుత్తదారుడు తన పాక వద్ద కూర్చుండి వినే ఉంటాడు.[34] అయినా, ఈ రోజు మాత్రం భిన్నమైంది. ఎందుకంటే, ప్రభువు అక్కడ ఆగి, "నన్ను వెంబడించుమని" అతనితో చెప్పాడు (మార్కు 2:14). పేతురు, అంద్రెయ, యాకోబు యోహానులవలె, సంపూర్ణ కాలం శిష్యునిగా ఉండుటకు పిలిచిన పిలుపు. జాలరులవలెనే మత్తయి కూడా, "సమస్తమును విడిచిపెట్టి, లేచి ఆయనను వెంబడించెను" (లూకా 5:28).[35]

## ముగింపు

ఘనమైన గలిలయ పరిచర్య ప్రాముఖ్యతను పుంజుకొంటుంది. ఈ పరిచర్య సమాచారాన్ని మనం తరువాత పాఠంలో చూడబోతాం. ప్రభువైన యేసుకును యూదా మత నాయకులకును మధ్యగల సంఘర్షణ ఉద్రిక్తమౌతుంది, శత్రుత్వం అధికమై అది కడకు క్రీస్తు మరణానికి దారి తీస్తుంది.

ఈ పాఠం క్రీస్తు అధికారాన్ని నొక్కి పలికింది. తన భూ నివాసకాలపు పరిచర్య ఆరంభంనుండి ముగింపు వరకు యూదా మత నాయకులతో ఆయనకు ఏర్పడిన సంఘర్షణలోని ప్రధాన సమస్య అధికారానికి సంబంధించినదే. రూకలు మార్చువారిని ఆయన దేవాలయములో నుండి తోలివేసినప్పుడు, ఏ అధికారముతో నీవీ సంగతులను చేస్తున్నావని వారు అడిగినట్టున్నారు – "ఏ సూచక క్రియను మాకు చూపెదవు?" అని

అడిగారు (యోహాను 2:18). "నీవు ఏ అధికారమువలన ఈ కార్యము చేయుచున్నావో, యీ అధికారము నీకెవడు ఇచ్చెనో మాతో చెప్పుమని ఆయనను అడిగిరి" (లూకా 20:2).

ఆయనకు నీవు చూపే విధేయత (ప్రత్యుత్తరం) కూడా అధికారము వద్ద కేంద్రీకృతం అయిందే. ఆయన మరణం, సమాధి, పునరుత్థానాల తరువాత, "–పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది" అని ఆయన అన్నాడు (మత్తయి 28:18). నీ జీవితం పై ఆయన అధికారానికి నీవు అంగీకరిస్తున్నావా? ఆయన అధికారానికి లోబడడం కేవలం పెదవులతో మాట్లాడడంతోనే సరిపోదు; ఆయనకు పూర్ణంగా లోబరచుకొనడంతో కూడినదైయుంది. "–ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోకరాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును" (మత్తయి 7:21). నేడు నీవు ఆయన అధికారాన్ని అంగీకరించడానికి యిష్టపడుతున్నావా?[36]

---

సూచనలు

[1]"Power," "authority" అనేవి అధికారమని తర్జుమా చేయబడ్డాయి (మార్కు 1:22, 27). [2]"క్రీస్తు జీవితం 1లో" సమాజమందిరం మీద చర్చను చూడు. [3]సమాజమందిరపు అధికారి – సమాజమందిరానికి ఇన్‌చార్జిగా ఉంటాడు (మార్కు 5:36, 38; లూకా 8:41; 13:14). [4]మొదటి శతాబ్దపు సమాజమందిరం యొక్క పునాదులు నేటికిని సిథిలాలుగా కన్పిస్తాయి. [5]శాస్త్రులపై క్లుప్త చర్చకు "క్రీస్తు జీవితం, భాగం 1లో" చూడు. [6]"... పూర్వికులు చెప్పబడిన మాట మీరు విన్నారుగదా, నేను మితో చెప్పునదేమనగా" అనే మాటలు మనం చదువబోతాం (మత్తయి 5:27, 28). [7]"నజరేతు యొక్క" అనేది ఆది భాషలో "నజరేయుడు" అని ఉంది. [8]మత్తయి 8:29 పై చేసిన వ్యాఖ్యానం చూడు. "క్రీస్తు జీవితం భాగం 3లో" చూడు. [9]"Holy One" అనేది వాగ్దానం చేయబడిన మెస్సీయా యొక్క బిరుదైయుంది (కీర్తన. 16:10; అపొ. 2:27). (నీ పరిశుద్ధుని). [10]diamonion అనేది దయ్యము – diabolos అపవాది, సాతాను.

[11]సాతాను (అపవాది) దయ్యముల అధిపతిగా సూచింపబడ్డాడు మత్తయి 12:22–29. ఏక్కువ వివరాలకు "దయ్యములు – అపవిత్రమైన మానవాతీత జీవులు," "కార్యగ్రంథం భాగం 2లో" పేజీ 96ను చూడు. [12]ఎక్కువ వివరాలకు "దయ్యములు – అపవిత్రమైన మానవాతీత జీవులు," "కార్యగ్రంథం భాగం 2లో" పేజీ 96ను చూడు. [13]"దయ్యములు – అపవిత్రమైన మానవాతీత జీవులు," "కార్యగ్రంథం భాగం 2లో" పేజీ 96ను చూడు. [14]అపవిత్రాత్మ పట్టడాన్ని కేవలం ఒక రోగంగా భావించడం సరికాదు – దయ్యములను వెళ్లగొట్టె ప్రతి సందర్భంలోని భాషను ఉపయోగించడం రోగాలను సూచించదు... (J. W. McGarvey and Philip Y. Pendleton, *The Fourfold Gospel or A Harmony of the Four Gospels*, Cincinnati: Standard Publishing Co., 1914, 167). [15]సబ్బాతున స్వస్థపరచడం స్థానిక మాతాధికారులు విమర్శించినట్టు లేదు. యెరూషలేము నుండి పంపబడిన ప్రతినిధులనుండియే విమర్శరేగింది. [16]మత్తయి, లూకాలు దానిని సీమోను పేతురు గృహముగా సూచిస్తారు (మత్తయి 8:14 లుకా 4:38). బేత్సయిదా అనేది అంద్రెయ, పేతురుల పట్టణంగా గతంలో పిలిచారు (యోహాను 1:44). వారు కపెర్నహూమునకైనా వచ్చియుండాలి లేదా కపెర్నహూము, బేత్సయిదాలు పక్క పక్క స్థలాలై యుండాలి. [17]పేతురు తొలి "పోపు" అనే మూఢ నమ్మకానికి వ్యతిరేకంగా, అతడు చాలా కాలం వివాహితుడై యున్నట్టు కన్పిస్తుంది (1 కొరింథీ. 9:5). [18]సూర్యాస్తమయం వరకు జనులు వేచియుండవచ్చు. ఎందుకంటే, సూర్యాస్తమయంతో సబ్బాతు ముగుస్తుంది. సబ్బాతు దినాన బరువులు మోయకూడదనే నిర్భందాన్ని వారు అతిక్రమించగోరరు (యిర్మీయా 17:22 చూడు). [19]ఉదాహరణకు, ఈ కారణాలను ఆలోచించు: (1) ఆయన క్రీస్తు అని ప్రకటింపబడే సమయం అంతలోనే రాలేదు (2) తానెవరై యున్నారో, దానికి దుష్ట శక్తులు సాక్షులైయుండడం సబబుగా ఉండదు. "కార్య గ్రంథం భాగం 4"లో ఫిలిప్పీలో దయ్యము పట్టిన బాలిక చర్చను పేజీ 6లో చూడు. [20]బయెల్జెబూలు అనేది కూడా ఈ పేర్లలో చేర్చబడింది.

[21]"తరువాత ఆయన యూదయ సమాజమందిరములలో ప్రకటించుచుండెను" అని లూకా 4:44 అంటుంది.

“యూదయ” అనేది యూదుల ప్రాంతం కాకుండ, పాలస్తీనా అంతటిని ఈ సందర్భం సూచిస్తుంది. “యూదయ” అనేది యూదుల దేశము (గలిలయతో కూడా); కొన్ని చేతి ప్రతులలో గలిలయ అనే ఉంది అని NASB వివరిస్తుంది. [22]సిరియా గలిలయకు ఉత్తరంగా ఉంది. గలిలయనుండి సిరియాకు ప్రయాణం చేసే వారివలన ఈ సమాచారం అక్కడికి కొనిపోబడియుండవచ్చు. [23]రోగాలు, దయ్యాలుపట్టడం అనే వాటి మధ్య వ్యత్యాసాన్ని మత్తయి యిస్తున్నాడు. [24]కుష్ఠరోగము అని నేడు పిలువబడే దాని లక్షణాలకును ఆనాటి దానికిని వ్యత్యాసముంది. బైబిలు కాలంలో ఇండ్లకు కూడా కుష్ఠరోగం వస్తుంది (లేవీ. 4:34, 35 చూడు). కుష్ఠరోగమును గూర్చి చర్చ McGarvey and Pendleton, 176-78లో కన్పిస్తుంది. [25]సాధారణంగా కుష్ఠరోగము కుదర్చబడలేనిది కాదు అయితే కుష్ఠరోగం బాగుపడదని సాధారణంగా చెప్పవచ్చు. [26]“కుష్ఠముతో నిండిన” అని గ్రీకు మూలం అంటుంది. [27]“క్రీస్తు జీవితం, భాగం 1లో” చూడు. [28]పరిసయ్యులను గూర్చిన సంక్షిప్త చర్చ “క్రీస్తు జీవితం, భాగం 1లో” చూడు [29]ఈ కథను గూర్చిన ఎక్కువ వివరణ – “యజమానుని కలిసికో”లో చూడు. [30]ఆది భాషలో ఈ పదం యొక్క అర్థం “సుంకపు మనిషి.” తెలుగులో సుంకరి అని ఉంది.

[31]పాలస్తీనా తూర్పు పడమరల రహదారికి కపెర్నహూము సమీపంగా ఉందని మనం ముందుగా అనుకున్నాం. [32]“సుంకరులు” అనే దాని మీద – “యజమానుని కలిసికో”లో చూడు. [33]Robert L. Thomas, ed., and Stanley N. Gundry, assoc. ed., *A Harmony of the Gospels* (Chicago.: Moody Press, 1978), 55. [34]మత్తయికి ప్రభువైన యేసుకు ఎట్టి బాంధవ్యముందో తెలియదు. పూర్ణకాలం శిష్యుడుగా ఉండడం అవసరం, మంచి తీర్మానం. [35]మత్తయికి ఏమి తగులుబడి అయిందో గ్రహించు యేసును వెంబడించుటకు వలలను వదలని జాలరులు తమవృత్తికి తిరిగి రావచ్చు (యోహాను 21:3); కాని రోమా “యజమానులకు” దూరమైన మత్తయి పన్నువసూలు చేసే వృత్తికి తిరిగి రాలేడు. అతని పిలుపును వెంబడించిన మత్తయి పందుగను అనే పొందికలు వివరిస్తున్నాయి (మత్తయి 9:10–13; మార్కు 2:15–17; లూకా 5:29–32), అది అక్కడ చేర్చబడుటకు తగినదిగా ఉంది. ఆ విషయాన్ని ఇప్పుడు నీ పాఠంలో చేర్చవచ్చు. [36]ఇది ప్రసంగం కానప్పటికీ, అవిశ్వాసులైన క్రైస్తవులకు, పాపులకు (క్రీస్తులో లేనివారికి) రక్షణ షరత్తులను ఈ పాఠంలో చేర్చవచ్చును. క్రైస్తవుడగుట ఎలా అనేదాన్ని నొక్కి చెప్తూతూ “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను” “శిష్యులుగా నుండ పిలుపు” అనే ప్రసంగాలు ఈ పుస్తకంలో చేర్చడమయ్యింది. అవిశ్వాసులైన క్రైస్తవులు ఎలా పునరుద్ధరింప బడవచ్చు అనే దానిపై అపొ. 8:22 మరియు యాకోబు 5:16 వాక్య భాగాలున్నాయి.